ఎంపీ అభ్యర్థి రాగిడిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 9: మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం వెంకటాపురం డివిజన్ కొత్తబస్తీలోని హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి , మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుపరిచిందని.. అయితే..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మల్కాజిగిరి నియోజకవర్గంలో 50,117 మెజారిటీ వచ్చిందని, రానున్న ఎంపీ ఎన్నికల్లో లక్షల మెజారిటీతో పార్టీ అభ్యర్థి రాగిడిని గెలిపిద్దామని అ న్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్లు జగదీశ్ గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, అనిల్‌కిశోర్, పరమేశ్, రాముయాదవ్, జేఏసీ వెంకన్న, తుపాకుల జనార్దన్, బాలకృష్ణ, సూరి, నవీన్, ఫరీద్, కరీం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వెంకటాపురం డివిజన్, కొత్తబస్తీలోని హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సబితాకిశోర్

బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేటి బీఆర్ఎస్ సమావేశానికి తరలి రావాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 9 : ఈనెల 10న మేడిపల్లిలో జరిగే మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, ఘట్‌కేసర్ మండల బీఆర్ఎస్ నాయకులు కోరారు. మేడిపల్లిలోని కమల బాల్‌రెడ్డి గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీశ్ రావు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరవుతారని భద్రారెడ్డి తెలిపారు.

పంచాగ శ్రావణం ..

కీసరలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం లో వేదపండితులు వెంపటి ప్రభాకర్‌శర్మ ఉగాది పంచాగ శ్రావణంగా వించారు. మంగళవారం ఉదయం ఆలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల అనంతరం.. పంచాగ శ్రావణంకు ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ , తదితరులు హాజరయ్యారు. – కీసర, ఏప్రిల్ 9

రేపు శ్రీ సీతారామచంద్రస్వామి ప్రథమ వార్షికోత్సవం

కీసర, ఏప్రిల్ 9: కీసరలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 11న నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ వెంకటేశ్ ముదిరాజ్ తెలిపారు. గత సంవత్సరం కీసరలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనే యస్వామి విగ్రహా పునఃప్రతిష్ఠ వేడుకలు జరిగాయి. గురువారం ఉదయం ఆలయంలో ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.



మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు

కాప్రా గాంధీనగర్ బంగారు మైసమ్మ ఆలయంలో ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని అమ్మవారిని దర్శించుకుంటున్న స్థానికులు

మల్లాపూర్ డివిజన్, నాగలక్ష్మినగర్ కాలనీలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, తదితరులు

ఘనంగా తెలుగు సంవత్సరాది ఉగాది

మేడ్చల్ జోన్ బృందం, ఏప్రిల్ 9 : తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను మేడ్చల్ నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి తెలుగింటా ఉప్పు, కారం, చేదు, తీపి, వగరు, పులుపు షడ్రుచుల పచ్చడి తయారు చేసి ఇంటిల్లిపాది స్వీకరించారు. అలాగే ఉగాది సంప్రదాయ వంటకం భక్ష్యాలు తయారు చేసి ఆరగించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు హాజరై ఈ ఏడాదిలో తమ జీవితం ఎలా ఉండబోతుందోనని పండితులు చెపుతున్న మాటలను ఆసక్తిగా తిలకించారు. మేడ్చల్‌లోని బాలాజీ నగర్ శ్రీలక్ష్మీగణపతి దేవాలయం ఆవరణలో జాతీయ సాహిత్య పరిషత్ మేడ్చల్ శాఖ కార్యదర్శి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ డీఈవో రాధాకిషన్, జాతీయ సాహిత్య పరిషత్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మూర్తి, జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, సుబ్రహ్మణ్యం, తదితరులు హాజరయ్యారు. జవహర్‌నగర్ కురుమ సంఘం అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయంలో పూజలు చేసి.. ఉగాది పచ్చడి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతికోటేశ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ఎస్సై ఇద్రీస్‌అలీ, మాజీ జెడ్పీటీసీ, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ కురుమ, కాంగ్రెస్ నేత మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, కార్పొరేటర్లు నిహారికగౌడ్,లలితాయయాదవ్, లావణ్యగౌడ్, కురుమ సంఘంసభ్యులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకర్గ పరిధిలో ..

కాప్రా, ఏప్రిల్ 9: ఉప్పల్ నియోజకర్గ పరిధిలో ఉగాది వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి స్వీకరించి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమీప ప్రాంతాల్లోని ఆల యాలకు వెళ్లి పూజలు చేశారు. కాలనీలోని కమ్యూనిటీహాళ్లు, ఆలయాలు, తదితర ప్రాంతాల్లో ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా ప్రతినిధి శివరామకృష్ణ, సీపీఎం నాయకులు వెంకట్, యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీహరి, యాదగిరి, బాలయ్య, రాంచందర్, కృష్ణ, దయానంద్, రిత్విక్, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం కాప్రాలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఆలయపురోహితులు రవిమూర్తిశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.

● నేరేడ్‌మెట్, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావును మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసినవారిలో మాజీ కార్పొరేటర్లు బద్దం పరశురాంరెడ్డి, జగదీష్‌గౌడ్, బీఆర్ఎస్ ఉద్యమ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాముయాదవ్, తుపాకుల జనార్దన్ తదితరులు ఉన్నారు.

● మల్లాపూర్, ఏప్రిల్ 9 : ఉగాది పండుగను పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్, నాగలక్ష్మినగర్ కాలనీలోని నందీశ్వర ఆలయంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, తదితరులు పూజలు చేసి పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, శ్రీహరిగౌడ్, నాగరాజు, రాపోలు సతీశ్, వాసుగౌడ్, ప్రవీణ్, నవీన్‌గౌడ్, రాజేశ్, రఘు, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో..

ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ , నాయకులు రఘుపతిరెడ్డి, సుదర్శన్, హరత్‌రెడ్డి, మహేందర్, రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి , తదితరులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే.. మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి దంపతులు, తదితరులు మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. – మేడ్చల్, ఏప్రిల్ 9

ఉగాది శుభాకాంక్షలు..

కాప్రా, ఏప్రిల్ 9 : నూతన తెలుగు సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీక్రోధినామ సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలని, ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు, వెల్లి విరియాలని ఆశించారు. తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

శ్రీ లక్ష్మీనర్సింహస్వామివారికి నైవేద్యంగా ఉగాది పచ్చడి ..

కీసర, ఏప్రిల్ 9: కీసర మండలం, చీర్యాల్‌లోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామివారికి ఉగాది పచ్చడిని నైవేద్యంగా సమర్పించారు. తెలుగు సంవత్సరం సందర్భంగా స్వామివారికి ప్ర తి సంవత్సరం ఆనవాయితీగా ఉగాది పచ్చడిని తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ సారికూడా ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ ఉగాది పచ్చడిని తీసుకెళ్లి స్వామివారికి నైవేద్యంగా సమర్పిం చారు. కార్యక్రమంలో ఆల య ధర్మకర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

మేడిపల్లి శ్రీ వీరాంజనేయ దేవాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లు

తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలోని శ్రీ గోదా రంగనాథ స్వామి ఆలయ తెలుగు సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, ఆలయ ఫౌండర్ ధనుంజయ, తదితరులు – మల్లాపూర్, ఏప్రిల్ 9

రాములగుట్ట బ్రహ్మోత్సవాల గోడ పత్రిక..

రాములుగుట్ట(శ్రీరామపాద క్షేత్రం) బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చిత్తాగౌడ్‌లు కోరారు. మంగళవారం లక్ష్మాపూర్ గ్రామంలో బ్రహ్మోత్సవాల గోడ పత్రిక, ఆహ్వాన పత్రిక, కరపత్రాలను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. శ్రీరామనవమిని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సింగం సత్యనారాయణ, శివాలయ కమిటీ చైర్మన్ వీరేశంగుప్తా, మాజీ చైర్మన్ క్యాతం రవి, గ్రామ పెద్దలు బండి జగన్నాథం, క్యాతం మధుకృష్ణ, శ్రీనివాస్, మాడబోయిన సత్యనారాయణ, నర్సింహులు, నర్సింగ్‌రావు, అరుణ్, సాయిశ్రీనివాస్‌చారి, గోపాల్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు. – శామీర్‌పేట, ఏప్రిల్ 9

ఆసక్తి ఉన్న రంగంపై దృష్టి సారించాలి

సినీ హీరో నవదీప్‌ను సన్మానిస్తున్న యాజమాన్య కమిటీ సభ్యులు

మేడ్చల్, ఏప్రిల్ 9 : ఆసక్తి ఉన్న రంగంపై దృష్టి సారిస్తే జీవితంలో రాణించే అవకాశం ఉంటుందని సినీ హీరో నవదీప్ అన్నారు. గుండ్లపోచంపల్లి కండ్లయలోని సీఎంఆర్ ఈసీ సోమవారం రాత్రి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..విద్యార్థులు మొదట కెరీర్‌పై దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు నవదీప్ నటించిన లవ్ మౌలి టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమా లు అలరించాయి. కార్యక్రమంలో సీఎంఆర్ ఈసీ యాజమాన్య కమిటీ సభ్యులు శ్రీశైలం రెడ్డి, భూపాల్‌రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు వీఏ నారాయణ, జంగారెడ్డి, ఎస్ఎన్ రెడ్డి, హెచ్‌వోడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగాది వేడుకలు..

మేడ్చల్‌లోని బాలాజీనగర్ శ్రీలక్ష్మీగణపతి దేవాలయం ఆవరణలో జరిగిన కవి సమ్మేళనంలో పంచాంగ శ్రవణం చేస్తున్న జాతీయ సాహిత్య పరిషత్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మూర్తి

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడఅయ్యప్పస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న చైర్మన్ కొండల్‌రెడ్డి, గ్రామస్తులు

నాగారంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణానికి హాజరైన ప్రజలు

ఆలియాబాద్‌లో పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు

నిత్యావసరాల పంపిణీ

మేడ్చల్, ఏప్రిల్ 9 : రంజాన్ పండుగను పురస్కరించుకొని మేడ్చల్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ మణికంఠా గౌడ్ పట్టణంలోని 300 నిరుపేద ముస్లిం కుటుంబాలకు మంగళవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో నిత్యావసరాలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, లాయక్ అలీ, రైక్, జమాల్, అహ్మద్, తోఫిక్, బాబు, అంజాన్ పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసరాలను అందజేస్తున్న కౌన్సిలర్ మణికంఠా గౌడ్

మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తాం..

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 9: మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్, ఆర్టీసీ కాలనీలోని దాహుది బోరా కమ్యూనిటీ మైనారిటీ నాయకులతో రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి మాట్లాడుతూ ..బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ముస్లిం, క్రిస్టియన్‌లతో పాటు ఇతర మైనారిటీల కోసం పూర్తి స్థాయిలో రక్షణ కల్పించామని అన్నారు. రంజాన్ పండుగతో పాటు అన్ని పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచడంలో విఫలమైయిందని అన్నారు. నగరంలో తాగునీటి కష్టాలు ప్రారంభమైనాయని, రాష్ట్రమంతా నీటి సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయిని, తాగునీటి కోసం పానిపట్టు యుద్ధాలు జరుగుతున్నాయని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎక్కువ స్థానాలను గెలుస్తుందన్నారు. అనిల్‌కిశోర్, మసీద్ ఇమామ్ జనా బ్ అలీ అజ్గర్, బైసాహెబ్, ముర్ఘజభాయ్, అమర్ షకీర్,సురేశ్,పరమేశ్,సోమయ్య పాల్గొన్నారు.



ఆర్టీసీ కాలనీలోని దాహుది బోరా కమ్యూనిటీ నాయకులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు..

జవహర్‌నగర్, ఏప్రిల్ 9: ప్రజల దాహార్తిని తీర్చిడానికి చలివేంద్రాలు దోహదం చేస్తాయని కార్పొరేటర్ నిహారికగౌడ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీ ప్రధాన చౌరస్తాలో బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థంతో బీఆర్ఎస్ పార్టీ 28వ డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ..ఎండల తీవ్రతకు అత్యవసరమైతేనే ప్రజలు బయటకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌చారి, బండకింది ప్ర సాద్‌గౌడ్, మహేందర్‌యాదవ్, కిశోర్, చం ద్రశేఖర్, రమేశ్, మురళి, కృష్ణ, అశోక్, సోను, రాజు, శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

రామంతాపూర్ టీవీ స్టేషన్ వద్ద ..

రామంతాపూర్,ఏప్రిల్ 8 : సనాతన వైదిక బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం రామంతాపూర్ టీవీ స్టేషన్ వద్ద చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు, న్యాయవాది ఒగిరాల రమేశ్ మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని..ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రతినిధులు బోనగిరి శ్రీనివాస్, కృష్ణమూర్తి, ఊరె నాగేశ్‌గుప్తా, కోట శివకామేశ్వరశర్మ పాల్గొన్నారు.

సంస్కృతి టౌన్‌షిప్‌లో..

ఘట్‌కేసర్,ఏప్రిల్9 : ప్రజల వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడుతాయని పోచారం మున్సిపాలిటీలోని సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు అన్నారు. మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా సంస్కృతి టౌన్‌షిప్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. చల్లటి నీటితోపాటు మజ్జిగను ప్రతిరోజు అందిస్తున్నట్లు తెలిపారు

మేడ్చల్ పట్టణంలో..

మేడ్చల్, ఏప్రిల్ 9 : శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం మేడ్చల్ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని ఆదిత్య బైక్ జోన్ నిర్వాహకుడు ఆకుల నీతారాం సహకారంతో ముకుంద్ థియేటర్ సమీపంలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

శీతలపానీయాలతో ఆరోగ్య సమస్యలు..

చర్లపల్లి, ఏప్రిల్ 9 : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా శీతలపానీయాలు తాగడంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు నాగరాజు, కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్సై ప్రభాకర్‌లు పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక, జనవిజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర కమిటీల ఆధ్వర్యం లో మంగళవారం ఈసీఐఎల్ చౌరస్తాలో శీతలపానీయాలకు వ్యతిరేకంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో చల్లదనం కోసం శీతలపానీయాలు సేవించడంతో పలు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఇంట్లో తయారు చేసుకునే సహజ సిద్ధ పానీయాలు, పండ్ల జ్యూస్‌లు, షర్బత్‌లు సేవించాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శీతలపానీయాలకు వ్యతిరేకంగా సహజసిద్ధ పానీయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు శ్రీనివాస్, జెన్ని, శేషు, దుర్గాచారి, బసవపున్నయ్య, సోమయ్యచారి, వెంకయ్య, నాగేశ్వర్‌రావు, కరుణాకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శివప్రసాద్, తాహీర్‌షేక్, చౌదరి, శ్రావణ్, నర్సింహులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్ చౌరస్తాలో శీతలపానీయాలకు వ్యతిరేకంగా సహజ సిద్ధ పానీయాలు తాగాలని కోరుతూ ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

బీజేపీని ఓడించాలి..

భూపతి వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ప్రజా సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు

చర్లపల్లి, ఏప్రిల్ 9 : రాజ్యాంగం ప్రజలను ఐక్యం చేసేందుకు ప్రయత్నిస్తుంటే ..మనువాదం ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తుందని తెలంగాణ ప్రజా సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ప్రతినిధి గొడుగు యాదగిరి రావు, జయప్రకాశ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన 'పంచాంగ శ్రవణం కన్న రాజ్యాంగ పఠనం మిన్న' అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది పండుగ ప్రకృతి పరమైన పండుగ అని కొందరు అంటుండగా.. మనువాద ప్రతినిధులు మాత్రం పంచాంగ శ్రవణం పేరుతో ప్రజల్లో మూఢ నమ్మకాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రయత్నించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేసి..ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రచయితలు శ్రీమన్నారాయణ, నర్సింహారావు, సావిత్రి, కర్రె మల్లేశం, ప్రసాద్‌బాబు, జయరాజు, సురేశ్‌లు ప్రసంగించి కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కోమటి రవి, లక్ష్మయ్య, పీపీ చారి, శివరామకృష్ణ, చంద్రశేఖర్, శివన్నారాయణ, శారద, గోవిందర్‌రావు, గగన్‌కు మార్, నర్సింహారావు, ఉన్నికృష్ణన్, వెంకటేశ్వర్‌రావు, రషీద్, రాజమల్లు, బాలు, మల్లేశం, రుక్కయ్య, కృపాసాగర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.